ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.03.2025 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికైన ఎమ్మెల్సీలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియచేస్తూ... ఎన్డీయే ప్రభుత్వాలు రాష్ట్రాల అభివృద్ధిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయని తెలిపారు.
2. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమైనందున డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. అంబర్ పేట నియోజక వర్గంలో హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.
4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు సాయంత్రం మంత్రి వర్గం సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది.

**PM WISHES**

తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు చెందిన మల్క కొమరయ్య, అంజిరెడ్డికి అభినందనలు చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పని చేస్తున్న తమ కార్యకర్తలను చూసి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో గెలిచిన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్'లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన పోస్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ రీపోస్ట్ చేశారు. అటు కేంద్రం, ఇటు ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్డీయే ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు.

**(x)**

**MLC - BJP**

ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో బీజేపీ అభ్యర్థి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనంతరం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 98,637 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 93,531 ఓట్లు పోలయ్యాయి. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ గత రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. ఈ స్థానంలో మొత్తం 56 మంది బరిలో నిలిచారు.

**(PTC)**

**KISHAN REDDY**

రాష్ట్రంలో సేవ్ తెలంగాణ - సపోర్టు బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తెలంగాణలోని యువకులు, విద్యావంతులు, ఉపాధ్యాయులు బీజేపీ పట్ల నమ్మకాన్ని ప్రకటించారన్నారు.

**బైట్ – కిషన్ రెడ్డి**

**(DESK)**

**LENSKART - SRIDHARBABAU**

ప్రపంచంలోనే బ్రాండెడ్ కళ్లద్దాల సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన 'లెన్స్ కార్ట్' ఉత్పత్తి కేంద్రానికి హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో ఉన్న నాన్ సెజ్ జనరల్ పార్కులో ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. దాదాపు 1,500 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న ఈ కళ్లజోళ్లు, ఇతర అనుబంధ ఉత్పత్తుల తయారీ కేంద్రం ద్వారా సుమారు 1,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. రెండేళ్లలో ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని, నాలుగేళ్లలో పూర్తిగా కార్యకలాపాలు మొదలవుతాయని అన్నారు.

**(SHANKAR)**

**MINISTER SEETHAKKA**

మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. జూబ్లిహిల్స్ జర్నలిస్ట్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటి ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తెస్తుందనానరు. అన్ని రంగాల్లో మహిళలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారని, వివక్షతను రూపుమాపేందుకు మనం ఆలోచించే విధానాల్లో మార్పు రావలసి ఉందని చెప్పారు.

**(SHANKAR)**

**PONNAM PRABHAKAR**

హైదరాబాద్ లోని అంబర్ పేట శాసనసభ నియోజక వర్గం పరిధిలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు ఉదయం పర్యటించి దాదాపు 4.90 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి పర్యటనలో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నియోజక వర్గంలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**బైట్- పొన్నం ప్రభాకర్**

**(SHANKAR)**

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

Kishan reddy

గనుల శాఖలో పనిచేస్తున్న మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ లో జరిగింది.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , సహాయ మంత్రి సతీష్ చంద్ర దూ బే, రాష్ట్ర మంత్రి సీతక్క తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ఖనిజ పరిశ్రమలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతికత, నైపుణ్యం, సమర్థతతో మైనింగ్ రంగాన్ని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సవాళ్లను అధిగమిస్తూ, పురుషులతో సమానంగా కృషి చేస్తూ, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల భాగస్వామ్యం ఖనిజ పరిశ్రమను మరింత బలంగా, సమగ్రంగా తీర్చిదిద్దుతోందన్నారు. (Shankar)

**CABINET MEETING**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. ఈ భేటీలో శాసనసభ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేయనున్నారు. సమగ్ర కులగణన సర్వేకు మంత్రి వర్గం ఆమోదం, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చించడంతో పాటుగా ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై కూడా చర్చ జరగే అవకాశం ఉందని తెలుస్తోంది.

**(DESK)**

**THUMMALA - KOTHAGUDEM**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కలువ నుండి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత రాత్రి గోదావరి జలాలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలింపుతో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చెందుతుందన్నారు.

**బైట్ – తుమ్మల నాగేశ్వరరావు**

**(PTC)**

**JAGITYALA**

ప్రజలకు నాణ్యమైన మందులు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలు జగిత్యాల జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల , మెట్పల్లి , ధర్మపురి వంటి ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ప్రజలకు చౌక ధరల్లో ఔషదాలను అందచేస్తున్నాయి. ఈ సందర్భంగా ధర్మపురి జన ఔషధీ కేంద్ర నిర్వాహకులు, మ్యాన శరత్ చంద్ర ఆకాశవాణి ప్రతినిధి మహదేవ్ తో మాట్లాడుతూ..

బైట్... మ్యాన శరత్ చంద్ర

పిటిసి జగిత్యాల

**SRIDHAR BABAU**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని NXP Semiconductors కంపెనీ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమ శాఖల మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఈ రోజు ఉదయం కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న AI Cityలో భాగస్వాములు కావాలని కోరారు. సెమీ కండక్టర్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

**(SHANKAR)**

**HALF DAY SCHOOLS**

తెలంగాణలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడుల వేళల్లో ఎలాంటి మార్పు ఉండబోదని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. పదవ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం పూట తరగతులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొంది.

**(DESK)**

**WEATHER**

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతుంది. రాబోవు మూడు నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రతలో ఎలాంటి మార్పు ఉండబోదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిన్న ఖమ్మంలో అత్యధికంగా 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. పలు ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించింది.

**(PN)**

**CRICKET- ICC CHAMPIONS TROPHY**

ICC ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ లో భారత్ న్యూజిలాండ్ తో తలపడనుంది. నిన్న రాత్రి లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో న్యూజీలాండ్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించింది. టోర్నమెంటులోనే అత్యధికంగా 363 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ నిర్దేశించింది.

**NSD**